## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం

మంగళవారం | 4 | మార్చి | 2025 | పేజీలు : 4


## యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట

# చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి**

**-వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు**

**-రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్ధవంతంగా వినియోగించాలి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయం

మిగతా 2 లో..






## ఖమ్మంలో మిర్చిబోర్డును

# ఏర్పాటు చేయాలి

**– మిర్చి పంటను ఆహార పంటగా గుర్తించాలి**

**–అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మంలో మిర్చిబోర్డును ఏర్పాటు చేసి క్వింటా ఒక్కింటికి రూ. 25వేల చొప్పున కొనుగోలు చేయాలని అఖిలపక్షం డిమాండ్ చేసింది. పెట్టుబడులు పెరిగిన నేపథ్యంలో రాను రాను ధరను తగ్గిస్తున్నారని అఖిలపక్ష నేతలు ఆరోపించారు. సోమవారం సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్, మాస్లైన్ పార్టీలు అనుబంధ రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పక్షాల నేతలు మాట్లాడుతూ ఖమ్మంలో ప్రధాన పంటల్లో మిర్చి కూడా ఒకటని ఈ ఏడాది అననుకూల వాతావరణ పరిస్థితులు ఇతరత్రా కారణాలతో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయన్నారు. గతేడాది ఇదే సమయంలో క్వింటా రూ. 20వేలకు విక్రయించిన

మిగతా 2 లో..

## ఉపాధ్యాయ.. ఎమ్మెల్సీగా

# శ్రీపాల్ రెడ్డి..!

**-మొదటి, రెండవ ప్రాధాన్యత ఓట్ల మెజార్టీతో గెలుపు**

**-పి ఆర్ టి యు యూనియన్ కు దక్కిన గౌరవం**

**-ఆసక్తికరంగా ఉపాధ్యాయ ఎన్నికల ఫలితాలు**

**-13,969 ఓట్లు పొందిన శ్రీపాల్ రెడ్డి**



## కబ్జాల నాగరాజు..నీ అక్రమాల

# లెక్క తేలుస్తాం..

**-ఆటో డ్రైవర్ వి నీకు ఇన్ని కోట్లు ఎలా వచ్చాయి..**

**-నీ కబ్జాలు, దందా వల్లనే బీఆర్ఎస్ పతనం అయింది**

**-అధికార మదంతో మాపై తప్పుడు కేసులు పెట్టలేదా..?**

**-బీఆర్ఎస్ నేత పగడాల నాగరాజు పై కాంగ్రెస్ నేతలు ముస్తాఫా, మిక్కిలినేని నరేంద్ర ఫైర్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

కబ్జాల నాగరాజు నీ అక్రమాల లెక్క తేలుస్తాం... నీ భూకబ్జాల గుట్టు విప్పుతాం... కేవలం ఆటో డ్రైవర్గా జీవనం ప్రారంభించిన

మిగతా 2 లో..

## యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట

# చర్యలు తీసుకోవాలి

నుండి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ పాల్గొన్నారు. రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ లో ప్లాస్టిక్ బాటిల్స్ నిషేధించామని, స్టీల్ బాటిల్స్ మాత్రమే వినియోగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ఏర్పాటు చేసిన టీ స్టాల్స్ లో కూడా ప్లాస్టిక్ నిషేధించామని అన్నారు. జిల్లాలో మండలాల్లోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు ప్లాస్టిక్ ఫ్రీ చేశామని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ఇ లు వాసంతి, ఎం. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మహిళా దినోత్సవం 2025 వేడుకలు పోస్టర్ ను ముజామిల్ ఖాన్ ఐఏఎస్ కలెక్టర్ జిల్లా మ్యాజిస్ట్రేట్ , అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ, కలెక్టరేట్ లో ఆవిష్కరించారు ఈ కార్యక్రమం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు జి ఉషశ్రీ కార్యదర్శి పి సుధారాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి, ట్రెజరర్ కే శేషు ప్రసాద్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరంపల్లి రాంబాబు హాజరయ్యారు.మార్చి 8 వ తారీకు ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ క్రీడల పోటీ కార్యక్రమాలు ఉంటాయని జిల్లాలోని గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలు జిల్లాలో వివిధ విభాగాలలో సమర్థవంతంగా వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులు వై మంజుల సంయుక్త కార్యదర్శి, కె విజయలక్ష్మి ఆర్గనైజింగ్ సెక్రటరీ, బి శారద పబ్లిసిటీ సెక్రటరీ, ఆశాలత డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్, కళావతి బాయ్ డిఎం అండ్ హెచ్ ఓ, రాజేశ్వరి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అరుణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, పద్మశ్రీ డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్, జి జ్యోతి బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎన్ మాధవి ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, డి పుష్పలత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ, ఎన్ విజయలక్ష్మి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, ఎన్ కనకదుర్గ, బి నాగేంద్ర కుమారి, ప్రమీల, డి సుజాత, లావణ్య, వాణిశ్రీ, వాసవిరాణి, ఉదయశ్రీ, చంద్రకళ, నాగమణి, జోష్ణ, వీరభద్రమ్మ, విజయ్ కుమారి, సరళ దేవి, నాగమణి, ప్రమీల, రమాదేవి, అనిత, సుమ మాధురి, కృష్ణకుమారి , మహిళా గెజిటెడ్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ.. ఎమ్మెల్సీగా

# శ్రీపాల్ రెడ్డి..!

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ఆసక్తిని కలిగించాయి. నల్గొండ జిల్లా కేంద్రంలో సోమవారం ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగా, మొదటి ప్రాధాన్యత ఓట్లతోఫలితం తేలకపోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు అనివార్యమైంది. దీంతో రెండవ ప్రాధాన్యత ఓట్లను ఎన్నికల అధికారులు, సిబ్బంది లెక్కించే పక్రియను ప్రారంభించారు. రెండవ ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు తర్వాత రాత్రి పది గంటల సమయంలో ఫలితం వెలువడి పింగిలి శ్రీపాల్ రెడ్డి 13969 ఓట్లతో గెలుపొందారు. మొత్తంపోల్ అయిన ఓట్లు మూడు జిల్లాల్లో 24,136 కాగా, వాటిలో 494ఓట్లు చె ల్లనివిగా తేలింది. మిగిలిన 23,641ఓట్ల లెక్కింపు చేపట్టారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సరికిపీఆర్టీయూకు చెందిన పింగిలి శ్రీపాల్‌రెడ్డి 6035ఓట్లతో ముందు వరుసలో ఉండగా, తర్వాత అలుగుబెల్లి నర్సిరెడ్డి 4820 ఓట్లు, పూల రవీందర్ 3115ఓట్లు, పులి సర్వోత్తమ్‌రెడ్డి 2289ఓట్లుపొందారు. మొత్తం 19మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, లింగిడి వెంకటేశ్వర్లు 15, అర్వ స్వాతి 19, కంటే సాయన్న 4, డాక్టర్ కొలిపాక వెంకటస్వామి 421, గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి 4437,పన్నాల గోపాల్‌రెడ్డి 24, చంద్రమోహన్ ఏలే 100, చలిక చంద్రశేఖర్ 1, జంకిటి కైలాసం 26, జె.శంకర్ 113, తలకొల పురుషోత్తంరెడ్డి 11, తాటికొండ వెంకటరాజయ్య 36, దామెర బాబూరావు128, బంకా రాజు 7, ఎస్.సుందర్‌రాజ్ 2040 ఓట్లు వచ్చాయి.

-మొదటి ప్రాధాన్యత ఓట్లలో పింగిళి శ్రీపాల్‌రెడ్డికే మెజార్టీ.. :

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మొదటి ప్రాధాన్యత ఓట్లలో పీఆర్‌టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డికి ఎక్కువగా ఓట్లు రాగా, రెండవ ప్రాధాన్యత ఓట్లపై అందరి దృష్టిపడింది. మొదటిప్రాధాన్యత శ్రీపాల్‌రెడ్డికి పడిన ఓట్లలో రెండవ ప్రాధాన్యత ఓటు ఎవరికి పడిందో అన్న సస్పెన్ ్స కొనసాగింది. రెండవ ప్రాధాన్యత ఓటు కూడా శ్రీపాల్ రెడ్డికి అనుకూలంగా రావడంతో ఆయన విజయం ఖరారైంది. అలుగుబెల్లి నర్సిరెడ్డి, పూల రవీందర్, గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిలతో పాటు ఇతరులకు పడిన ఓట్లన్నింటినీ ఎలిమినేట్ చేస్తూ ఓట్లను లెక్కించారు. ఈ నేపథ్యంలో మ్యాజిక్‌ఫిగర్ ఎవరికి వస్తే వారిని గెలుపొందినట్లు ప్రకటించారు. ప్రస్తుత ఫలితాలు ఆసక్తి కరంగా మారడంతో ఉపాధ్యాయ వర్గాల్లో చర్చకు దారితీసింది.

ఎండవ ప్రాధాన్యత ఓట్లలోనూ శ్రీపాల్‌రెడ్డికే ఆధిక్యం.. :

రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులోనూ పీఆర్‌టీయూకు చెందిన పింగిళి శ్రీపాల్‌రెడ్డికే అత్యధిక ఓట్లు వచ్చాయి. అభ్యర్థుల ఎలిమినేషన్ అనంతరం రాత్రి 10 గంటలకు వచ్చిన సమాచారంప్రకారం మొదటి, రెండవ ప్రాధాన్యత ఓట్లతో ముందు వరుసలో ఉన్న పింగిళి శ్రీపాల్‌రెడ్డికి మొత్తం 13969ఓట్లు రాగా, అలుగుబెల్లి నర్సిరెడ్డికి 8448 ఓట్ల అనంతరం ఎలిమినేషన్ కు గురయ్యారు.అభ్యర్థుల ఎలిమినేషన్ పక్రియ కొనసాగుతుండడంతో ఫలితాలు గంట గంటకూ ఆసక్తిని కలిగించాయి. పిఆర్టియు అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి గెలవడంతో కౌంటింగ్ కేంద్రం వద్ద ఉపాధ్యాయులు సంబరాలు నిర్వహించారు.

## ఖమ్మంలో మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలి

మిర్చి ఇప్పుడు కేవలం రూ.12 వేల నుంచి రూ.13వేల వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని నేతలు ఆరోపించారు. ఖమ్మంలో మిర్చి సాగుకు అనుకూలంగా మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. క్వింటా రూ.25వేల చొప్పున కొనుగోలు చేసేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని నేతలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు మాట్లాడుతూ మిర్చి పంటను ఆహార పంటల జాబితాలో చేర్చి మద్దతు ధరల నిర్ణయాక కమిటీ ద్వారా ప్రతి ఏడాది మిర్చి పంటకు గిట్టుబాటు ధర లభించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రైతాంగం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో నాఫెడ్ ద్వారా మిర్చిని కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని హేమంతరావు డిమాండ్ చేశారు. రైతాంగాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వానికి భవిష్యత్తు లేదన్న వాస్తవాన్ని పాలకులు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పక్షాల నేతలు తాతా మధు, సంద్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, బానోత్ చంద్రావతి, పోతినేని సుదర్శన్రావు, దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, అడపా రామకోటయ్య, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, ఆవుల వెంకటేశ్వర్లు, పుచ్చకాయల సుధాకర్, బాగం ప్రసాద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాల నాగరాజు..నీ అక్రమాల లెక్క తేలుస్తాం..

నీవు వందల కోట్లలో ఎలా సంపాదించగలిగావు... చెమటోడ్చావా..? రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించావా? ఏం పని చేసి సాధించావు..? నీ కబ్జాలు నీ భూ దందాల వలనే కదా బి.ఆర్.ఎస్ పార్టీ పతనమైంది... ఆనాడు అధికారం ఉందన్న మదంతో మాపై తప్పుడు కేసులు పెట్టలేదా...? మాపై పిడి యాక్ట్ పెట్టి... రౌడీషీట్లు పెట్టించి... మమ్మల్ని జైల్లోకి పంపలేదా...? అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా మిక్కిలి నరేంద్ర బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు పై ధ్వజమెత్తారు. సోమవారం సాయంత్రం ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు టిఆర్ఎస్ నేత పగడాల నాగరాజు పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో కబ్జాలకు కేరఫ్ గా నాగరాజు జీవనాన్ని కొనసాగించారు అన్న విషయం నగర ప్రజలకు తెలుసు అని అన్నారు. గట్టయ్య సెంటర్లో 500 గజాల స్థలం ఆక్రమించి 57వ డివిజన్లో ఏడు కోట్ల విలువ చేసి అపార్ట్మెంట్ నిర్మాణం చేపట్టి పంచాయతీ కోసం వచ్చిన ఓ పబ్లిక్ స్కూల్ కు చెందిన వ్యక్తి వద్ద నుండి 1000 గజాలు కాజేసిన చరిత్ర నీది. ఎన్ ఎస్ పీ శివాలయం నిర్మాణం పేరుతో రూ. 70 లక్షలు వసూలు చేసి అన్యాయంగా సంపాదించిన హీనమైన జీవితం నీదనే విషయం కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి నుండి అన్యాయంగా రూ. 60 లక్షలు విలువ చేసే భూమిని కాజేసి నేటికీ వారిని న్యాయస్థానాల వరకు తిరిగేలా చేసావు. అధికారంలో ఉన్నప్పుడు రాజయోగాలు అనుభవించి అన్యాయంగా మాపై డివిజన్లో తిరిగినా తప్పుడు కేసులు పెట్టించి నిర్బంధాల గురి చేసి పైశాచిక ఆనందం పొందావని విమర్శించారు. తనపై 26 తప్పుడు కేసులు, తన సతీమణి పై 7 తప్పుడు కేసులు పెట్టించావని గుర్తు చేశారు. ఇకనైనా చౌకబారు విమర్శలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతాం నీ అక్రమాల గుట్టు విప్పి ప్రజల ముందు ఉంచుతాం. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిన్ను కబ్జా కోరుగా గుర్తించి కేసులు నమోదు చేసి జైలుకు పంపింది. ఈ విషయం జిల్లా ప్రజలకు రాష్ట్ర ప్రజలకు తెలుసు అని విమర్శించారు.సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రుడు భూమిని కాజేసి కటకటాల పాలైన హీనమైన చరిత్ర నీది అని విమర్శించారు.నేను కబ్జా కానీ, భూ దందా కానీ, ఒక్కరి వద్ద పంచాయతీ చేసి ఒక్క రూపాయి తీసుకున్నా అని నిరూపిస్తే రాజీనామా చేయడానికి సిద్ధం అని కాంగ్రెస్ నేత ముస్తఫా సవాల్ విసిరారు. ఉద్యోగం కోసం డబ్బులు తీసుకున్న అంటున్నాడు, ఖాళీగా తిరుగుతుంటే తనకు ఉద్యోగం ఇప్పించే ప్రయత్నం చేశా, కుదరక తన డబ్బులు తనకు ఇచ్చేశా అని సమాధానం ఇచ్చారు.రాంబాయి అనే మహిళ ఇంటి విషయం గతంలోనే ప్రెస్ క్లబ్ లో మేము ప్రెస్ మీట్ పెట్టాం, వాస్తవాన్ని వివరించామని తెలిపారు.పగడాల నాగరాజు అపార్ట్మెంట్ విషయంలో సీరియస్ గా పని చేస్తుంటే దానిని తప్పుదోవ పట్టించేందుకు నా మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ఆరోపించారు. నేను కారులో తిరుగుతుంటే నువ్వు ఆటో తోలుతున్నావ్, నా ఇంటికి వచ్చి రెండు వేలు తీసుకుంది నువ్వు కాదా అని గుర్తు చేశారు.సుపారి డబ్బులు తీసుకుని హత్యలు చేసింది నువ్వు, నన్ను రౌడీ షీటర్ అంటావా..? అని ప్రశ్నించారు. ప్రజలు నిన్ను ఎందుకు ఓడిపించారు, నన్ను ఎందుకు గెలిపించారో గుర్తుంచుకో అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ 57 డివిజన్ చెందిన నాగరాజు బాధితులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం సియస్ఐ. చర్చి సంఘ సభ్యుల కొరకు క్రయం పొందినటువంటి భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడండి

## ఖమ్మం కలెక్టర్‌కు వినతిపత్రం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

నగరంలోని సెంయిట్ మేరిస్ పాస్టరేట్, పాండురంగాపురం పాస్టరేట్, ఇందిరా నగర్ పాస్టరేట్,ఎన్ ఎస్ పి పాస్టరేట్, పార్శిబంధం పాస్టరేట్ సంఘ సభ్యులు కలసి సుమారు 20 వేల మంది సభ్యులము ఉన్నాము . పైన తెలిపిన చర్చిలయందు దేవిణ్ణి ఆరాదీస్తూ క్రైస్తవులుగా కొనసాగుతుమని . మాకు ప్రస్తుతము ఉన్న శాంతి నగర్ సమాధులతోట పూర్తిగా నిండిపోయిన కారణంగా కొంత స్థలము సేకరించుకొనుటకు సంబంధిత అధికారుల వద్దకు, ప్రజా ప్రతినిధుల వద్దకు వెల్లి అనేకమార్లు విన్నవించుకొనుట జరిగింది. అయినను ప్రయోజనంలేని స్థితిలో మేము 5 చర్చిల పైకంతో ధంసలాపురం రెవిన్యూ కొత్తగూడెం గ్రామ పరిధి నందు సుమారు విస్తీర్ణము య?5-00 ల లావణ్య పట్టా భూమిని కొనియున్నాము. ఆ సందర్భంగా మా బిషపు ఒక శిలా ఫలకాన్ని ది: 04-07-2021న ప్రతిష్టించడం జరిగింది. కొన్ని రోజుల క్రితం



సదరు శిలా ఫలకాన్ని ఎవరో గుర్తుతెలియిన వ్యక్తులు ఎత్తుకోని పోయినారు. సదరు స్థలములో కొంతమంది అక్రమంగా ఆవాసాలు ఏర్పరచుకున్నారు ఆ భూమిని కాపాడి మా సంఘలకు అప్పగించాలి అని కోరారు ఈ కార్యక్రమం లో కందుల డేవిడ్,దొడ్డ అశోక్ (మాజీ కార్పొరేటర్) పిల్లి విజయపాల్. వీడిఐ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండో-ఖతార్ (రియల్ ఎస్టేట్ వెంచర్) క్షేత్ర- 2, ధర్మస్థలిలో ప్రజలు ప్లాట్లు కొన్ని మోసపోవద్దు

## సామాజిక కార్యకర్త ఎన్.రాములు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్త ఎన్.రాములు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా , కొణిజర్ల మండలము , అమ్మపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు వరుసగా 594, 595, 11, 12, 18, 19,20 నందు చెరువకు వెళ్ళు జాలు గలదు . సదరు జాలును పూర్తిగా మూసివేసి దానిపై రోడ్డు నిర్మించి ప్లాట్లుగా విభజించినారు . నాలాను పూర్తిగా ఆక్రమించినందు వలన గ్రామ రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుచున్నారు . దీనివల్ల రైతుల పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయి . ఇండో - ఖతార్ ప్రాజెక్టు వారు సర్వే నెం. 7 నందు 3 ఎకరాల 35 కుంటల ఇనామ్ భూమిని ప్రాజెక్టు వారు ప్లాట్లుగా విభజించి అక్రమముగా విక్రయించుచున్నారు . ఇండో- ఖతార్ ప్రాజెక్టువారు అమ్మపాలెం గ్రామములో సర్వే నెంబర్లు వరుసగా 80లో భాగము. 80, 81, 83, 84, 90, 91, 92, 93, 106, 107, 110, 111, 112 లలో 41 ఎకరాల 30 గుంటలకు చెందిన వ్యవసాయ , వ్యవసాయేతర, బండ్లదారులు , పూర్వకాలము నుండి సహజ సిద్ధముగా ఏర్పడిన వర్షపు జలదారులు కలిగి ఉన్నాయి . స్థంభాద్రి పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) నుండి అనుమతులు పొందాలంటే ముందుగా జలవనరుల శాఖ , నీటిపారుదల శాఖ నుండి నోచుకోని ఎన్ ఓ సి లు తీసుకోవలసి ఉంటుంది . కాని ఇండో- ఖతార్ ప్రాజెక్టు (రియల్ ఎస్టేట్ వెంచర్) నిర్వహకులు జలవనరుల శాఖ , నీటిపారుదల శాఖ ఇంజనీర్లకు లక్షలాది రూపాయలు లంచాలు ఇచ్చి తప్పుడు %చీూజ% లు తీసుకోవడం జరిగింది . మరియు సహాయ సంచాలకులు , జిల్లా సర్వే మరియు భూ రికార్డుల , తప్పుడు లొకేషన్ స్కెచ్లు ఇచ్చి లే అవుట్కు అనుమతులు




పొందుటకు అధికారులను తప్పుద్రోవ పట్టించడం జరిగింది . ఇండో-ఖతార్ ప్రాజెక్టు (రియల్ ఎస్టేట్) వారికి కొణిజర్ల మండలము, అమ్మపాలెం గ్రామ పరిధిలో 41 ఎకరాల విస్తరణములో %ఖీఅశ్రీవ చీశీ. 425801/ఙా/ఁూ/202452/0025/2024, ఙఛ్వం%: 11-08-2024న ప్రాజెక్టుకు సుడా నుండి అక్రమంగా అనుమతులు పొందడం జరిగింది . అంతేగాక ఇండో- ఖతార్ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు యాజమాన్యం రేరా అనుమతులు, లేకుండా ఫ్లాట్లు విక్రయించడం జరుగుచున్నది. ప్రిలాంచ్ పేరుతో ప్లాట్ల విక్రయాలు జరుగుచున్నాయి. అంతేగాక డిటిసిపి ఉల్లంఘనలు భారీ స్థాయిలో జరిగాయి. ఇండో ఖతార్ రియల్ ప్రాజెక్టు నందు పలు కోర్టు వివాదాలు, ప్రైవేటు వ్యక్తుల మధ్య పంచాయితీలు, నెలకొని ఉన్నాయి. భవిష్యత్లో ప్లాట్లు కొనుగోలు చేసిన కొనుగోలుదారులు తీవ్ర సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని కావున ఎవరు తొందరపడి కొనొద్దని కోరారు .

# కల్లూరు అప్పయ్య శివాలయంలో హుండీ లెక్కింపు



**కల్లూరు మార్చి 03(ప్రజా జ్యోతి):**

మహాశివరాత్రి సందర్భంగా కల్లూరు అప్పయ్య శివాలయంలో మూడు రోజులపాటు జరిగిన జాతరలో వచ్చిన హుండీ ఆదాయాన్ని దేవాదాయ శాఖ ఖమ్మం డివిజన్ పరిశీలకులు ఇ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం లెక్కింపు జరిగింది.శివాలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆలయ చైర్మన్,మేనేజర్,కమిటీ సభ్యులు పోలీసు వారి సహకారంతో తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది.

గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారని వారు తెలియజేశారు.ఈ సంవత్సరం ఆదాయం రూ. 762,597 రూపాయలు.గత సంవత్సర ఆదాయం కంటే రూ.1,87,969 రూపాయలు ఎక్కువ ఆదాయం వచ్చినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎస్ వి డి ప్రసాద్,దేవాలయ అర్చకులు ప్రొద్దుటూరు సురేష్ శర్మ,ఆలయ చైర్మన్ మాడిశెట్టి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు అబ్బూరి శ్రీను పెద్దబోయిన శివకృష్ణ,గ్రామస్తులు పెద్దబోయిన నరసింహారావు కిస్తంశెట్టి ఏడుకొండలు సాయిని రవి కిస్తంశెట్టి నరసింహారావు పెద్ద బోయిన విజయ్ కుమార్ రంగు లక్ష్మణ్,పుల్లయ్య బంజర మహిళా భక్తులు స్వామివారి సేవకులు పాల్గొన్నారు.



## పోలీస్ సిబ్బందికి వైద్య పరిక్షలు: ఏఆర్ ఏసీపీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

పోలీస్? సిబ్బంది సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగుపండి మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ ప్రత్యూష గారు ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ వైద్య పరిక్షల శిభిరాన్ని నిర్వహించామని ఏఆర్ ఏసీపీ నర్సయ్య తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని వైద్య పరిక్షలు చేసుకున్నారని తెలిపారు. నిరంతరం పన వత్తిడిలో వుండే పోలీస్? సిబ్బంది శ్రేయస్సు కోసమే ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసినట్లు తెలిపారుకార్యక్రమంలో ఆర్ ఐ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు తన సహచర ఎంపీలకు సత్కారం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సహచర ఎంపీలు బీద మస్తాన్ రావు,సుభాశిష్ కుంతియాలను శాలువాలతో సత్కరించారు.ఎంపీ రవిచంద్రకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మస్తాన్ రావు,ఒడిషా నివాసి కుంతియాలు రాజ్యసభ సభలో సహచర సభ్యులు.సోమవారం మధ్యాహ్నం ఎంపీ వద్దిరాజు బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించారు.

## గోవిందరావుకు నివాళులర్పించిన బాలకృష్ణ..

**తల్లాడ, మార్చి 3 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామానికి చెందిన బయ్యవరపు శ్రీనివాసరావు తండ్రి గోవిందరావు ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సేవా సమితి బాధ్యతలు బోనాసి శ్రీనివాసరావు, పొన్నం కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.



## ఉద్యానవన అధికారి అందుబాటులో ఉండాలి..

### ఆపతి వెంకట రామారావు..




**తల్లాడ, మార్చి 3 (ప్రజా జ్యోతి న్యూస్):**
తల్లాడ మండల ఉద్యానవన అధికారి రైతులకు అందుబాటులో ఉండాలని బిజెపి నాయకులు ఆపతి వెంకట రామారావు వినతి పత్రం అందించారు. సోమవారం తల్లాడ తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఉద్యాన శాఖ అధికారి లేకపోవడంతో సూచనలు, సలహాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు తేజావత్ బాలాజీ నాయక్, వాడవల్లి నాగేశ్వరరావు, తమ్మిశెట్టి కృష్ణ, పెరిక కిరణ్, చల్ల నరేష్, ఎల్లంకి సుధాకర్ పాల్గొన్నారు.

## బయ్యవరపు గోవిందరావుకు నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ..



**తల్లాడ, మార్చి 3( ప్రజా జ్యోతి న్యూస్):**
లితల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామానికి చెందిన బయ్యవరపు శ్రీనివాసరావు తండ్రి గోవిందరావు ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరావు కె.వి సిపిఎం డివిజన్ నాయకులు నల్లమోతుమోహన్ రావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, గోవింద శ్రీనివాసరావు ట్రాక్టర్, సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, పెరసాని వెంకటయ్య సుధా వెంకటేశ్వర్లు బయ్యారపు శ్రీను సుంకర కృష్ణయ్య రామారావు, అప్పారావు, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఉద్యమాలకు జీవితాన్ని త్యాగం చేసిన రవన్న

**కారేపల్లి మార్చి 03(ప్రజా జ్యోతి):**

ఉద్యమాలకు జీవితాన్ని రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) త్యాగం చేశారని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్ అన్నారు. సోమవారం కారేపల్లిలో జరిగిన మాస్‌లైన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యూడెమోక్రసీ రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి పునాదులు వేశారన్నారు. అతివాద, అవకాశవాద పంథా కు వ్యతిరేకంగా జరిగిన అంతర్గత పోరాటంలో విప్లవోద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు దఢంగా నిలబడ్డారని కొనియాడారు. మార్చి 9న ఖమ్మంలో జరుగు రవన్న 9వ వర్ధంతిని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వర్ధంతి సభ వాల్ పోస్టర్లను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ ఖమ్మం డివిజన కార్యదర్శి టీ ఝాన్సీ, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, నాయకులు గుగులోత్ తేజ నాయక్, ఎన్వీ రాకేష్, ధారావత్ సక్రు, పుల్లకాని సత్తిరెడ్డి, బాలు నాయక్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తానని మోసగించిన కాంగ్రెస్ నేత ముస్తఫాపై చర్యలు తీసుకోవాలి..

## పగడాల నాగరాజు డిమాండ్..

గత పది ఏళ్ల క్రితం రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ విభాగాలలో ప్రభుత్వ ఉద్యోగాలులలో అవకాశం కల్పిస్తానని నమ్మబలికి డబ్బులు తీసుకొని నేటి వరకు ఉద్యోగ అవకాశాలు ఇప్పించకుండా యువతను రోడ్డుపాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముస్తఫాపై ప్రభుత్వం చర్యలు తీసుకొని బాధిత యువకులకు వారు చెల్లించిన డబ్బులను తిరిగి అప్పగించాలని భారత రాష్ట్ర సమితి ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు డిమాండ్ చేశారు..
సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బాధితుల తో కలిసి సమావేశంలో పగడాల నాగరాజు మాట్లాడారు..
బాధితులకు న్యాయం జరిగే వరకు టిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన బాధితులను మోసగించరని హెచ్చరించారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ...

పెద్దమోని నరేష్ తండ్రి: అబ్బయ్య. వయస్సు 26 సం?లు వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం: 3-6, యాచారం గ్రామం,మండలం, రంగారెడ్డి జిల్లాకు చెందిన నివాసి,
ఖమ్మంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహ్మద్ ముస్తఫా 2015 సం?లో మహ్మద్ తాజుద్దీన్ ద్వారా పరిచయమయ్యాడని, ఖమ్మం అను అతను పరిచయంచేసి ఇద్దరు కలిసి నాకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి. తరువాత మొత్తం నాలుగు స్టేట్ గవర్నమెంటు ఉద్యోగాలు మరియు ఒకటి సెంట్రల్ రైల్వే గవర్నమెంట్ ఉద్యోగం ఉన్నాయని. చెప్పి తనతో పాటు నలుగురిని చూడమని చెప్పగా.. తన కుటుంబమునకు సంబంధించిన మేనత్త దూష కృష్ణవేణి భర్త: శ్రీనివాసు నివాసం: షేర్ గూడ, ఇబ్రహింపట్నం మండలం, రంగారెడ్డి, నా స్నేహితులు గుండ్లపల్లి మదుసూధన్ తండ్రి: వీరారెడ్డి, నివాసం: చింతలపల్లి, ఆమన్గాల్ మండలం, గంగగోని సతీష్ గౌడ్ తండ్రి: ప్రభుగౌడ్ నివాసం: వేములవాడ బౌన్,కొండపు లోకేష్ తండ్రి: లక్ష్మణ్ నివాసం: గూల్నాక, అంబర్పేట, హైదరాబాదు. నేను పెద్దమోని నరేష్ తండ్రి: అబ్బయ్య, ఐదుగురము కలసి రెండు దఫాలుగా అనగా ది. 23-09-2015లో రూ13,00,000/- నెలరోజులో అందజేశామని తెలిపారు.
ఆ తరువాత అదిగో అదిగో అంటు. నాతో రెండు, మూడు సార్లు ఖమ్మంకు వచ్చి అడిగామనీ, అయినా కాలయాపనతో రేవు, మాపు అని నాన్చివేత ధోరణి అవలంభిస్తున్న ముస్తఫా మాటలపై అనుమానం వచ్చి, ఇక లాభం లేదని గ్రహించి మాకు ఉద్యోగాలు ఇప్పించకున్నా మేము ఇచ్చిన మా డబ్బులు. మా ఒరిజినల్ సర్టిఫికెట్లు మాకు ఇచ్చేయమని ఒత్తిడి చేశామన్నారు..దాదాపు రెండున్నర సంవత్సరాలు గడిచిపోవడంతో, విసుగు చెందిన మేము తేది 18-05-2018 న ఖమ్మం పోలీస్ కమీషనర్ కి ఫిర్యాదు చేశామని, మా గోడు




విన్న కమీషనర్ ఖమ్మం టాస్క్ ఫోర్స్ పోలీసు అధికారులకు అప్పజెప్పినారనీ, ముస్తాఫాను పిలిచి అడగగా అతను 6 నెలలు సమయంలోపు ఇస్తాను అని పోలీస్ ముందే డబ్బులకు బదులుగా సూర్యపేటలో ఉన్న 200 గజాల ప్లాట్ బుస్తాను. అని అగ్రిమెంట్ వ్రాసి ఇచ్చి. పది లక్షలకు గాను 3 చెక్కులు ఇచ్చినాడనీ, ఒక వారం రోజుల తర్వాత టాస్క్ ఫోర్స్ పోలీస్ వారుఒరిజినల్ సర్టిఫికెట్లు మాకు అందజేశారని. ముస్తఫా వ్రాసి ఇచ్చిన 6 నెలల గడువు ముగిసినా గాని మాకు ఒక్క రూపాయి వాపసు ఇవ్వలేదనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు.. ప్లాటును కూడా మాకు స్వాధీన పరచలేదని, ఈ విధంగా మరో రెండు సంవత్సరాలు గడిపినాడని వారు ఆరోపించారు. ఆతరువాత కరోనా ప్రభావంతో మరో రెండు సంవత్సరాలు గడిచిపోయినాయని, కరోనా పరిస్థితులు కాస్త కుదుట పడ్డాక తాము మళ్ళీ ఖమ్మం లోని ముస్తాఫా ఇంటికి వెళ్ళగా ముస్తాఫా జైలు కు పోయినాడు ఎప్పుడు వస్తాడో తెలియదని అతని భార్య చెప్పగా, చేసేదేమి లేక తిరిగి వెళ్ళిపోయామని,ఒక సంవత్సరం తర్వాత ముస్తఫా జైలు నుండి విడుదల అయినాడని తెలియడంతో తాము డబ్బులు అడగగా.. కార్పోరేషన్ ఎన్నికలు ఉన్నాయని, ఆతర్వాత ఇస్తానని చెప్పగా, . ఈ విధంగా మమ్ములను మభ్యపెడుతు వస్తున్నాడని ఆరోపించారు. నేటి వరకు తమ డబ్బులు తమకు ఇవ్వలేదని అన్నారు.తగు చర్యలు తీసుకొని, ప్రభుత్వ ఉద్యోగం పేరుతో నిరుపేదలను మోసం చేసిన ఖమ్మం కాంగ్రెస్ నాయకుడి నుండి తమకు డబ్బులు ఇప్పించి, న్యాయం చేయగలరని వేడుకుంటున్నాని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ వేదిక పై నుంచి సంబ%శీ%ధిత అధికారులను వేడుకుంటున్నట్లు చెప్పారు.విలేకరుల సమావేశంలో బాధితుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణలో జస్టిస్ షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికలో లోపాలను సవరించి ఎస్సీ వర్గీకరణ పూర్తి చెయ్యాలి: రామకృష్ణ మాదిగ

## ఈనెల 5 న ఖమ్మం కేంద్రంగా జరిగే మాదిగల మహా డప్పు ప్రదర్శనను విజయవంతం చేయండి

**కల్లూరు మార్చి 03(ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలోని శాంతినగర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఎమ్మార్పీఎస్ మండల కమిటీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించుకోవడం జరిగింది.ఈ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ విషయంలో జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో లోపాలను సరిచేసి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎస్సీ వర్గీకరణను %బా దీ జ% గ్రూపులుగా కాకుండా %బాదీజణ% గ్రూపులుగా కేటాయించి అన్ని కులాలకు సమన్యాయం చేయాలని తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఇద్దరకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసనగా ఈ నెల 4 నుంచి 10 వరకు జరిగే డప్పుల ప్రదర్శన లో భాగంగా ఈ నెల 5 న ఖమ్మం కేంద్రంగా జరిగే మాదిగల మహా డప్పు ప్రదర్శనలకు గ్రామ మండల కేంద్రాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.అలాగే ఈ నెల 10 న కల్లూరు మండల కేంద్రంగా జరిగే కల్లూరు మండల మాదిగల మహా డప్పు ప్రదర్శన కూడా విజయవంతం చేయాలని కోరాటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు సంగేపు రామకృష్ణ ,టౌన్ కమిటీ అధ్యక్షులు ఆదూరి కిరణ్, కల్లూరు మండలం పలు గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు,కల్లూరు మండల ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు బొక్క వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,శాంతినగర్ పెద్దలు, ఎంఈఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

